ద్రవోద్గమం-బాష్పోత్సేకం

1. అణువుల ప్రసరణ ఎక్కువ గాఢత నుంచి తక్కువ గాఢతకు, రెండు వైపులా సమాన గాఢత వచ్చే వరకు జరిగే ప్రక్రియ?

జ. విసరణ

2. విసరణ ఏ రకమైన చర్య?

జ. భౌతిక ర్య

3. విసరణ ప్రక్రియ ఏయే పదార్థాల్లో జరుగుతుంది?

జ. ద్రవ, వాయు పదార్థాలు

4. నీటి అణువులు తక్కువ గాఢత నుంచి ఎక్కువ గాఢతకి, రెండువైపులా సమాన గాఢత వచ్చే వరకు జరిగే ప్రక్రియనేమంటారు?

జ. ద్రవాభిస్రృతి

5. ద్రవ పదార్థాల్లో మాత్రమే జరిగే చర్య?

జ. ద్రవాభిస్రృతి

6. ద్రవాభిసరణ జరగాలంటే అవసరమైంది?

జ. విచక్షణా త్వచం

7. ద్రవాభిసరణ ఏ విధమైన చర్య?

జ. భౌతిక, శరీర ధర్మ చర్య

8. కొన్ని పదార్థాలను మాత్రమే తమ ద్వారా వెళ్లడానికి అనుమతించే పొర?

జ. విచక్షణా త్వచం

9. విచక్షణా త్వచాలకు ఉదాహరణ?

జ. గుడ్డుపొర, ఉల్లి పొర, చేప లేదా కప్ప మూత్రాశయం

10. సజీవ, నిర్జీవ పరిస్థితుల్లో జరిగే చర్య?

జ. విసరణ

11. కేవలం సజీవ పరిస్థితుల్లో జరిగే చర్య?

జ. ద్రవాభిస్రృతి

12. మొక్కల్లోని వేర్లపై ఉండే సన్నని కేశాల వంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. మూల కేశాలు

13. మూల కేశాలు ఏ కణాల నుంచి ఉద్భవిస్తాయి?

జ. బాహ్య చర్మం

14. వేరులో విచక్షణా త్వచం?

జ. ప్లాస్మా త్వచం

15. మొక్కల్లో మూలకేశ కణాల్లోని కణరసాన్ని, మృత్తికలోని నీటిని వేరుచేసే నిర్మాణం?

జ. ప్లాస్మా త్వచం

16. మూలకేశాలు పీల్చిన నీరు ఏ ప్రక్రియ ద్వారా పక్క కణాలకు సరఫరా అవుతుంది?

జ. ద్రవాభిసృతి

17. వేరు నుంచి నీరు నేలపై ఉండే మొక్క ఇతర భాగాలకు ప్రసరించే ప్రక్రియ?

జ. ద్రవోద్గమం

18. మొక్కల్లో నీటిని పైకి లాగడంలో ఉపయోగపడే బలాలు?

జ. సంసజన, అసంజన బలాలు

19. దారునాళాల గోడలకి ఉన్న నీటిని ఆకర్షించే గుణాన్ని ఏమంటారు?

జ. అసంజన బలం

20. నీటి అణువుల మధ్య గట్టి బంధాన్ని ఏమంటారు?

జ. సంసజన బలం

21. దారునాళాల గోడలు వేటితో నిర్మితమయ్యాయి?

జ. లిగ్నిన్, సెల్యులోజ్

22. నీటి బంధాల మధ్య ఆకర్షణ శక్తికి కారణం?

జ. హైడ్రోజన్ అణువులు

23. మూలకేశాలు నీటిని పీల్చుకునేటప్పుడు వెలువరిచే పీడనాన్ని ఏమంటారు?

జ. వేరు పీడనం

24. వేరు పీడనం కొలవడానికి ఏ ద్రవాన్ని వాడతారు?

జ. పాదరసం

25. పెద్ద వృక్షాల్లో నీటి సరఫరా దేని ద్వారా జరుగుతుంది?

జ. బాష్పోత్సేకం

26. మొక్కలో ఎక్కువైన నీరు ఆవిరి రూపంలో పత్ర రంధ్రాల ద్వారా విడుదలవడాన్ని ఏమంటారు?

జ. భాష్పోత్సేకం

27. భాష్పోత్సేకం రేటు దేనిపై ఆధారపడుతుంది?

జ. పత్ర రంధ్రాలు మూసుకోవడం, తెరచుకోవడం

28. భాష్పోత్సేకం వల్ల పత్రంలోని ఉష్ణోగ్రత వాతావరణంలోని ఉష్ణోగ్రత కంటే ?

జ. తక్కువగా ఉంటుంది.

29. పత్రంలో వాతావరణం కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉండడానికి కారణం?

జ. భాష్పోత్సేకం

30. పత్ర రంధ్రానికి ఇరువైపులా ఉండే రక్షక కణాల ఆకృతి?

జ. మూత్ర పిండాకారం

31. మొక్కల్లో భాష్పోత్సేకాన్ని కనుగొన్నదెవరు?

జ. స్టీఫెన్ హేల్స్

32. పత్ర రంధ్రాలు లేని పత్రాలను ఏమంటారు?

జ. ఎస్టోమాటస్

33. పగలు తెరచుకుని, రాత్రిపూట మూసుకుని ఉండే పత్ర రంధ్రాలను ఏమంటారు?

జ. ఫోటో యాక్టివ్ పత్ర రంధ్రాలు

34. పగలు మూసుకుని, రాత్రి తెరచుకునే పత్ర రంధ్రాలను ఏమంటారు?

జ. స్కోటోయాక్టివ్ పత్ర రంధ్రాలు

35. భాష్పోత్సేకాన్ని కొలిచే సాధనం ?

జ. ఫోటో మీటరు

36. భాష్పోత్సేకాన్ని 'అత్యవసరమైన కీడు' అని వర్ణించిందెవరు?

జ. కర్టిస్

37. తన్యతా సిద్ధాంతం ప్రకారం ద్రవోద్గమానికి ప్రతిభావంతంగా పనిచేసేవి?

జ. దారుకణాలు

38. వేరు పీడనాన్ని దేనితో కొలుస్తారు?

జ. మానో మీటరు

39. మొక్క గ్రహించిన నీటిలో ఎంత శాతం వినియోగించుకుంటుంది?

జ. 2 శాతం

40. చిన్న మొక్కల్లో నీటి సరఫరా దేని ద్వారా జరుగుతుంది?

జ. వేరు పీడనం